యూనిట్ 2

# 8. కొంటె కోతి



కోతిబావ నీకు కాస్త కోపమెక్కువ
కొంటెపనులు అంటె నీకు కోరికెక్కువ
చిలిపివాళ్ల పలుకరిస్తె చిందులెక్కువ
అరటిపళ్లు చూస్తె చాలు ఆశలెక్కువ
పిందెలన్ని తుంచిపెట్ట ప్రీతి ఎక్కువ
కానిపనులు చేయుటలో గర్వమెక్కువ
కొబ్బరంటె చాలు నీకు ఇష్టమెక్కువ
రొట్టెముక్క చూస్తెనేమొ లొట్టలెక్కువ
దుకాణాలు చూస్తె నీకు దూకుడెక్కువ
కఱ్ఱపుల్ల చూడగానె కంపమెక్కువ
గుణములన్ని ఎంచిచూడ కుదురు తక్కువ
గుడి గోపురమెక్కితే గంతులెక్కువ

రచన : కస్తూరి నరసింహమూర్తి
మూలం : మల్లెలు మందారాలు
(బాలగేయాలు)

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి.

(ఇ) కోతి చేసే పనులను ఎప్పుడైనా చూశారా? ఏం చేస్తుందో చెప్పండి?

(ఈ) పక్క చిత్రంలో కోతి ఏం చేస్తూ ఉంది? ఎందుకు?



### II చదవండి



(అ) కింది పదాలను చదవండి. గేయంలో వాటిని గుర్తించి గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కోతిబావ | చిలిపి | చూడగానె | దూకుడెక్కువ | గోపురమెక్కితే |
| ఆశ | గుణము | ఎంచిచూడ | కంపమెక్కువ | కోరికెక్కువ |
| ప్రీతి | పిందెలు | కొబ్బరంటె | చిందులెక్కువ | పలుకరిస్తె |

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చెప్పండి. వాటి గురించి మాట్లాడండి.


గొడుగు


కొంగ


బొంగరం


తొండ


పోలీసు


కోడి


దోమ


టోపీ

© SCERT not to be republished

(ఇ) కింది పదాలను చదవండి గీతగీసిన అక్షరాల తేడాను గమనించండి.

కొంటె - కోతి    గొడుగు - గోడ

"ఒ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ఓ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ొ" ఉంటే "ఒ" అని చదవాలి.

"ో" ఉంటే "ఓ" అని చదవాలి.

(ఈ) కింది అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. వాటిని ఉపయోగించి వాక్యాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| అ | ఒ | ఓ |
| ✓ | ొ | ో |
| క | కొ | కో |
| గ | గొ | గో |
| చ | చొ | చో |
| జ | జొ | జో |
| ట | టొ | టో |
| డ | డొ | డో |
| త | తొ | తో |
| ద | దొ | దో |
| న | నొ | నో |
| ప | పొ | పో |

| | | |
|---|---|---|
| ✓ | ొ | ో |
| బ | బొ | బో |
| మ | మొ | మో |
| య | యొ | యో |
| ర | రొ | రో |
| ల | లొ | లో |
| వ | వొ | వో |
| శ | శొ | శో |
| ష | షొ | షో |
| స | సొ | సో |
| హ | హొ | హో |
| ళ | ళొ | ళో |

(ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

గెల - గేదె    రెండు - రేపు

నెల - నేల    మెరక - మేత

మెడ - మేడ    పెసర - పేను

చెరకు - చేను    మెరుపు - మేను

© SCERT not to be republished

(ఊ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| కొంగ | కొలను | పొలం | గొలుసు | మొసలి |
| రొద | చొరవ | దొండ | మొదలు | శొంఠి |
| తొండ | సొగసు | కొడుకు | బొంత | బొంగరం |
| కొండ | పొడవు | పొగ | చోటు | శోకం |
| కోడి | జోరు | డోలు | పోటీ | గోడ |
| నోరు | కోరమీసం | తోక | భోజనం | దోమ |
| బోరు | గోరు | మోకాలు | మోసం | యోగం |

బొంగరం ఆట ఆడదాం.
కోతితోక ఎంత పొడవు?
వానాకాలంలో గొడుగు కావాలి.
ఎండాకాలంలో టోపీ కావాలి.

## III రాయండి



(అ) కింది పట్టికలోని అక్షరాలకు ' ొ ', ' ో ' చేర్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ొ | కొ | | | | | | | | | | | | | | | | | | | | |
| ో | కో | | | | | | | | | | | | | | | | | | | | |

(ఆ) బొమ్మకు తగిన పదాన్ని రాయండి.










© SCERT not to be republished

(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| మొ | స | లి | రో | లు |
| కొం | డ | వ | జు | టో |
| తొం | గో | డ | గో | పి |
| బో | తి | కొ | ల | ను |
| డి | కో | లా | టం | బో |

ఉదా: మొసలి

(ఈ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

గోడ మీద కోడి ఉంది

కొండల నడుమ కోవెల ఉంది

కోతి తోక పొడవుగా ఉంది

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



**(అ) కింది సూచనలకు తగిన బొమ్మను గీయండి.**

కొండలు, కొండల నడుమ కోవెల, కోవెల ముందు చెట్లు ఉన్నట్లు గీయండి. రంగులు వేయండి.

**(ఊ) కింది గేయాన్ని పొడిగించండి.**

ఉడత పిల్లకేమొ ఉరుకులెక్కువ
చెట్టుకొమ్మలెక్కడానికి చురుకు ఎక్కువ

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) పాఠంలో మీరు నేర్చుకున్న పదాలను హిందీ, ఇంగ్లీషు, ఇతర భాషల్లో రాయండి.**



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గేయంలోని చిత్రాల గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయంలోని ా, ో గల పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ా, ో ఉన్న అక్షరాలుగల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ా, ో ఉన్న అక్షరాలుగల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | సూచనలకు తగిన బొమ్మను గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished